## 'మా నాన్నే నాకు స్ఫూర్తి'


నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే ఆల, కుటుంబ సభ్యులు

భూత్పూర్, అక్టోబర్ 30 : ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి తండ్రి ఆల రఘుపతిరెడ్డి వర్ధంతి సందర్భంగా సోమవారం ఎమ్మెల్యే ఆల నివాళులర్పించారు. అన్నాసాగర్ గ్రామంలోని డబుల్‌బెడ్రూం ఇండ్ల వద్ద ఆల రఘుపతిరెడ్డి విగ్రహానికి ఎమ్మెల్యే ఆల తన తల్లి వరలక్ష్మీతో కలిసి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తన తండ్రి నుంచి క్రమశిక్షణ, మంచితనం అలవడ్డాయని భావోద్వేగంతో పేర్కొన్నారు. ఆయన స్ఫూర్తితోనే రాజకీయాలలో రాణిస్తున్నట్లు ఎమ్మెల్యే చెప్పారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్, ఎంపీపీ కదిరె శేఖర్‌రెడ్డి, జెడ్పీటీసీ రాజశేఖర్‌రెడ్డి, ముడా డైరెక్టర్ సాయిలు, కుటుంబ సభ్యులు ఆల శశివర్ధన్‌రెడ్డి, శ్రీలత పాల్గొన్నారు.

# పనిచేసే నిరంజన్‌రెడ్డికే పట్టం కట్టాలి

మూసాపేట(అడ్డాకుల), అక్టోబర్ 30 : ఉద్యమ కాలం నుంచి తెలంగాణ కోసం పోరాడి, పేదప్రజల సంక్షేమం కోసమే నిరంతరం పనిచేస్తున్న తెలంగాణ వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డికి మద్దతుగా కారుగుర్తుకు ఓటు వేసి పట్టం కట్టాలని పెద్దమందడి మండల బీఆర్‌ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు వేణుయాదవ్ అన్నారు. వనపర్తి నియోజకవర్గం పరిధిలోని అడ్డాకుల మండలం బలీదుపల్లిలో సోమవారం ఆయన స్థానిక నాయకులతో కలిసి వనపర్తి బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డికి మద్దతుగా ప్రచారం చేశారు. కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దయాకర్, ఎంపీటీసీ గణేశ్, కమిటీ గ్రామాధ్యక్షుడు నర్సింహ, శ్రీధర్‌యాదవ్, ఆంజనేయులు, శివ, మాన్యంకొండ పాల్గొన్నారు.


మూసాపేట : బలీదుపల్లిలో ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

# బీఆర్‌ఎస్ నేతల విస్తృత ప్రచారం


తుంకినీపూర్‌లో ఇంటింటి ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

కొత్తకోట, అక్టోబర్ 30 : ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డిని మూడోసారి గెలిపించాలని పట్టణంలో మున్సిపల్ చైర్‌పర్సన్ సుకేశిని, వైస్ చైర్‌పర్సన్ జయమ్మ సోమవారం విస్తృత ప్రచారం చేశారు. ఈ సందర్భంగా బీఆర్‌ఎస్ ప్రభుత్వం గొల్ల కురుమలకు, మత్స్యకారులకు, వివిధ కుల సంఘాలకు తోడ్పాటునందిచ్చిందని, అలాగే బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టోను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో ఎంపీపీ గుంతమౌనిక, కౌన్సిలర్లు సంధ్య, పద్మ, కొండారెడ్డి, రాములుయాదవ్, రామ్మోహన్‌రెడ్డి, తిరుపతయ్య, నాగన్నసాగర్, ఖాజమైనొద్దీన్, కోఆప్షన్ సభ్యులు వహీద్, మిసేక్, శ్రీనుజీ, వెంటన్నగౌడ్, ప్రసన్నలక్ష్మి ఉన్నారు.

### సంక్షేమ ప్రభుత్వాన్ని గెలిపిద్దాం

మదనాపురం, అక్టోబర్ 30 : సంక్షేమ పథకాలు అందిస్తున్న బీఆర్‌ఎస్ ప్రభుత్వాన్ని మళ్లీ గెలిపిద్దామని బీఆర్‌ఎస్ మండల ప్రధాన కార్యదర్శి మాసన్న అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం మండలంలోని అజ్జకొల్లులో స్థానిక నాయకులతో కలిసి ఆయన ఇంటింటికీ తిరుగుతూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, ఎన్నికల మ్యానిఫెస్టోను వివరించి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా మాసన్న మాట్లాడుతూ బీఆర్‌ఎస్ పార్టీకి ప్రజల్లో విశేష స్పందన లభిస్తుందన్నారు. మళ్లీ బీఆర్‌ఎస్ పార్టీనే ప్రభుత్వంగా ఏర్పాటు అవుతుందని పేర్కొన్నారు. దేవరకద్ర నియోజక వర్గంలో ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి హ్యాట్రిక్ విజయం సాధిస్తారని దీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వెంకట్‌నారాయణ, ఎంపీటీసీ రాములు, మాజీ ఎంపీటీసీ నాగన్నయాదవ్, సింగిల్ విండో డైరెక్టర్ నర్సింహులు, నాయకులు వాసురెడ్డి, రంగన్న, శ్రీనివాసులు, వెంకటేశ్ యాదవ్, మనోజ్‌కుమార్ పాల్గొన్నారు.

### మూసాపేటలో..

మూసాపేట, అక్టోబర్ 30 : ఇంటింటికి సీఎం కేసీఆర్ అమలు చేసిన సంక్షేమ పథకాలు అందాయని, లబ్ధి పొందిన ప్రతి కుటుంబం కేసీఆర్‌కు మద్దతుగా కారు గుర్తుకు ఓటు వేయాలని ఆ పార్టీ నాయకులు ప్రచారం చేశారు. మండలంలోని ఆయా గ్రామాల్లో సోమవారం బీఆర్‌ఎస్ పార్టీ శ్రేణులు ఇంటింటికీ తిరిగి సీఎం కేసీఆర్ అమలు చేసిన సంక్షేమ పథకాలతోపాటు, మ్యానిఫెస్టోను వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు లక్ష్మీనర్సింహయాదవ్, రైతుబంధు సమితి మండలాధ్యక్షుడు భాస్కర్‌గౌడ్, బీసీసెల్ మండలాధ్యక్షుడు కొండయ్య, సర్పంచులు లక్ష్మణ్, చంద్రశేఖర్, శ్రీనివాసులు, మండల కోఆప్షన్ సభ్యుడు అబ్దుల్ జమీర్, బుచ్చన్నగౌడ్, బాలన్న, నాగరాజు, గోవర్ధన్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### భూత్పూర్‌లో..

భూత్పూర్, అక్టోబర్ 30 : గ్రామాల్లో జోరుగా బీఆర్‌ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. సోమవారం పట్టణంలోని 9వ వార్డులో మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్ నిర్వహించారు. అదేవిధంగా మున్సిపాలిటీలోని 6, 8, 1వ వార్డుల్లో, మండలంలోని కొత్తమొల్గర, పోతులమడుగు, అన్నాసాగర్ గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్ మాట్లాడుతూ కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే ఆలను గెలిపించాలన్నారు. కార్యక్రమంలో రైతుబంధు మండలాధ్యక్షుడు నర్సింహాగౌడ్, ముడా డైరెక్టర్లు చంద్రశేఖర్‌గౌడ్, సాయిలు, కౌన్సిలర్లు శ్రీనివాస్‌రెడ్డి, రామకృష్ణ, కోఆప్షన్ సభ్యులు అజీజ్, జాకీర్, మాజీ సర్పంచులు సత్తూర్ నారాయణగౌడ్, సత్యనారాయణ, గోప్లాపూర్ సత్యనారాయణ, వెంకట్రాములు, సురేశ్‌గౌడ్, బాలస్వామి, సలీం పాల్గొన్నారు.


కొత్తకోట : చేపల మార్కెట్‌లో ప్రచారం చేస్తున్న నాయకులు


మదనాపురం : అజ్జకొల్లులో ప్రచారం చేస్తున్న నాయకులు


కొత్తమొల్గరలో ప్రచారం చేస్తున్న నర్సింహాగౌడ్

### బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

మూసాపేట, అక్టోబర్ 30 : మండలంలోని తిమ్మాపూర్ గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ మండల మైనార్టీ సెల్ ప్రధానకార్యదర్శి ఎండీ యాసీన్‌పాషా అమ్మ గౌసియా భేగం(65) అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందింది. సోమవారం విషయం తెలిసి ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి గ్రామానికి వెళ్లి గౌసియా భేగం మృతహంపై పూలమాల వేసి నవాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు.

### బాధితుడికి ఫోన్ అప్పగించిన ఎస్సై

దేవరకద్ర, అక్టోబర్ 30 : దేవరకద్ర పట్టణానికి చెందిన దాసరి ఆనంద్ పోగోటుకున్న ఫోన్‌ను అప్పగించినట్లు ఎస్సై వెంకటేశ్ తెలిపారు. ఎస్సై కథనం మేరకు రవికుమార్ దేవరకద్ర పట్టణానికి వెళ్తుండగా స్థానిక మార్కెట్ సమీపంలో తన మొబైల్ ఫోన్ పోగా పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు సీఈఐఆర్ పోర్టల్ ద్వారా ట్రేస్ చేసి మొబైల్‌ను సోమవారం పోలీస్ స్టేషన్‌లో బాధితుడికి అందజేసినట్లు ఎస్సై తెలిపారు.

### రైల్వే గేటును తెరవాలి

దేవరకద్ర, అక్టోబర్ 30 : దేవరకద్ర మండల కేంద్రంలో బంద్ చేసిన రైల్వే గేట్‌ను వెంటనే తెరవాలని పట్టణంలోని వ్యాపారస్తులు స్వచ్ఛందంగా సోమవారం దుకాణాలను బంద్ చేశారు. ఈ సందర్భంగా వ్యాపారస్తులు రాఘవేందర్, ఆంజనేయులు మాట్లాడుతూ దేవరకద్ర పట్టణం రైల్వే గేటుకు ఆటుఇటు విస్తరించి ఉందని, రైల్వే గేట్‌ను అధికారులు పూర్తిగా మూసివేశారు. దీంతో గేట్ అటుఇటు ప్రజలు వెళ్లాంటే ఇబ్బందులు పడుతున్నారని, ఉన్నత అధికారులు స్పందించి మూసివేసిన రైల్వే గేట్‌ను తెరిపించాలని కోరారు. కార్యక్రమంలో వ్యాపారస్తులు, ప్రజలు పాల్గొన్నారు.

### బాధిత కుటుంబానికి పరామర్శ

మూసాపేట(అడ్డాకుల), అక్టోబర్ 30 : అడ్డాకుల గ్రామానికి చెందిన వడ్ల జానకమ్మ(62) అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందింది. విషయం తెలిసిన జెడ్పీటీసీ రాజశేఖర్‌రెడ్డి బాధితుల ఇంటికి వెళ్లి జానకమ్మ మృతదేహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.10వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఆయన వెంట సింగిల్‌విండో చైర్మన్ జితేందర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ ఎల్లాగౌడ్, ఎంపీటీసీల సంఘం మండలాధ్యక్షుడు రంగన్నగౌడ్, బీఆర్‌ఎస్ నాయకులు చంద్రమోహన్‌రెడ్డి, దేవేందర్‌రెడ్డి, శ్రీనివాసులు యాదవ్, నిరంజన్‌గోరి, రమేశ్, సూర్యమోహన్‌రెడ్డి, దానియేలు, పెంటన్న, రాములు, వెంకటేశ్, మనోహర్ ఉన్నారు.

### అనుమానంతో భర్యను చంపిన భర్త

హన్వాడ, అక్టోబర్ 30 : అనుమానంతో భర్యను భర్త చంపిన ఘటన సోమవారం మండలంలో చోటు చేసుకున్నది. ఎస్సై రవినాయక్ కథనం మేరకు హన్వాడ మండలం కిష్టంపల్లికి చెందిన గోవిందమ్మ(38)ను భర్త కృష్ణ య్య అనుమానంతో ఇంట్లో ఎవరూలేని సమయంలో గొంతు నుమిలి చంపేశాడు. అనంతరం ఎవరికీ ఎలాంటి అనుమానం రాకుండా ఇంట్లో ఆమెకు ఉరేశాడు. గ్రా మస్తులు గమనించి పోలీసులకు సమాచారం ఇవ్వడంతో పోలీసులు ఘటనా స్థలానికి వచ్చి పరిశీలించి మృతురాలి భర్త కృష్ణయ్యను పోలీస్‌స్టేషన్‌కు తీసుకొచ్చి విచారించగా చేసిన నేరాన్ని ఒప్పుకున్నాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి శవాన్ని పోస్టుమార్టం కోసం జిల్లా దవాఖానకు తరలిచ్చామని ఎస్సై తెలిపారు.

## ముమ్మరంగా బెల్ట్‌షాపుల తనిఖీలు

దేవరకద్ర రూరల్(చిన్న చింతకుంట), అక్టోబర్ 30 : ఎన్నికలు దగ్గర పడుతున్న సందర్భంగా అధికారులు, పోలీసులు ఎవరి పనుల్లో వారు బిజీగా ఉంటున్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు గ్రామాల్లో బెల్ట్ దుకాణాలలో మద్యం విక్రయించారదని ఆదేశాలు జారీచేశారు. కౌకుంట్ల, చిన్నచింతకుంట మండలాల్లోని ఆయా గ్రామాల్లో పోలీసులు ముమ్మరంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా సోమవారం నిర్వహించిన తనిఖీలో చిన్నచింతకుంట మండలం సీతారాంపేట గ్రామానికి చెందిన గురియానాయక్, ప్యార కొండలుకు చెందిన తమ బెల్ట్ దుకాణంలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్నారు. ఈ క్రమంలో ఎస్సై శేఖర్ తమ పోలీసు సిబ్బందితో అకస్మికంగా జరిపిన తనిఖీలో ఇద్దరి దుకాణాల్లో మద్యం దొరకడంతో స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్సై శేఖర్ తెలిపారు.

# పేరూర్‌లో ఆధ్యాత్మిక వైభవం


శివపార్వతుల కల్యాణంలో పాల్గొన్న భక్తులు

దేవరకద్ర రూరల్(కౌకుంట్ల), అక్టోబర్ 30 : కౌకుంట్ల మండలం పేరూర్‌లో ఆధ్యాత్మిక శోభ సంతరించుకున్నది. గ్రామంలో శ్రీరామలింగేశ్వర స్వామి ద్వితీయ వార్షికోత్సవ సందర్భంగా గ్రామంలో రెండు రోజులపాటు దేవాలయ ఆవరణలో భక్తిశ్రద్ధలతో విశేష పూజలు చేపట్టారు. ఈ కార్యక్రమాలు వీరశైవ అర్చకులు వేదాగమ ప్రవీణ బిరుదాంకితులు కన్మనూరు సురేశ్ స్వామి, నటరాజ్ స్వామి ఆధ్వర్యంలో రెండోరోజు అగ్గిగుండ ప్రవేశం, మహారుద్రాభిషేకం, శివపార్వతుల కల్యాణం, మహామంగళహారతి, అన్నదాన కార్యక్రమాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా వీరగాసీల విన్యాసాలు భక్తులను ఆకట్టుకున్నాయి. కార్యక్రమాలను తిలకించేందుకు గ్రామస్తులతోపాటు పరిసర గ్రామాల భక్తు లు పాల్గొన్నారు.